# Addl Collector, Rachakonda CP inspected Group-I mains centres





| **Uppal** | **"Bureaucrats News"** | Medchal-Malkajgiri District Additional Collector (Revenue) Vijayender Reddy and Rachakonda Police Commissioner Sudheer Babu on Monday inspected Group-I mains centres. On this occasion, Additional Collector (Revenue) Vijayender Reddy said that the arrangements are good after checking the arrangements in the examination centers. Vijayender Reddy said that the arrangements at Spurti Mahila Degree College, Vagdevi Degree College and Megha Mahila Degree College in Uppal were checked and the arrangements are good as part of the Group-1 examination which started from Monday. While inspecting the examination centers, the examination rooms and CC camera arrangements were inspected in the examination centers. Concerned officials were asked whether xerox shops have been closed in the vicinity of examination centres. It has been clarified that even the staff assigned for the examinations should not allow phones inside the examination rooms. Speaking to the media as part of the inspection, Additional Collector (Revenue) Vijayender Reddy said that all arrangements have been completed without any problems in 27 examination centers in Malkajgiri district. He said that 17,762 candidates will appear in the examination centers and candidates will be allowed before 1.30 pm. He said that arrangements have been made for only 24 candidates in each hall. In JNTU, custodians and police are bringing exam papers every day.

# పరీక్షా కేంద్రాని సందర్శించిన కమిషనర్ సుధీర్ బాబు





**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 22** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలోని పరీక్ష కేంద్రాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మంగళవారం సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించి, తగు సూచన సలహాలు చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రంలో నికి అనుమతించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాలేజీ యాజమాన్యం తగు ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి కరుణాకర్, కీసర సీఐ వెంకటయ్య, ఏవో నవీన్ రామ్, ఎగ్జామ్స్ ఇంచార్జ్ దేవయ్య పాల్గొన్నారు.

# పటిష్ఠ బందోబస్తు మధ్య పరీక్షలు: సీపీ



చీర్యాల గీతాంజలి కళాశాల వద్ద సీపీ సుధీర్‌బాబు

కీసర, న్యూస్‌టుడే: పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య గ్రూప్-1 పరీక్షలు నిర్వహిస్తున్నామని రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు అన్నారు. మంగళవారం చీర్యాలలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 మెయిన్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు, పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పరీక్షకు చివరి సమయంలో హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు.

# పోలీసు బందోబస్తు మధ్య గ్రూప్-1 పరీక్షలు



## సీపీ సుధీర్ బాబు

**నవతెలంగాణ-కీసర**

కట్టు దిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య గ్రూప్-1 పరీక్షలు నిర్వహిస్తున్నామని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు అన్నారు. మంగళవారం చీర్యాలలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు, పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పరీక్షకు చివరి సమయంలో హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఆయన వెంట కీసర సీఐ వెంకటయ్య, సిబ్బంది ఉన్నారు. కాగా 936 మంది అభ్యర్థులకుగాను 488 మంది పరీక్షకు హాజరు కాగా 448 మంది గైర్హాజరయ్యారు.